**సెట్ - 2**

# వార్షిక పరీక్ష - ఏప్రిల్ 2011

**తరగతి : 7వ** **విషయం : తెలుగు (ప్రథమ భాష)**

**మార్కులు : 100** **సమయం : గం. 02.30 ని**

==============================================================

**I. పఠనావగాహన - భావవ్యక్తీకరణ 20 మార్కులు**

**అ). ఈ కింది గద్యాన్ని చదివి ఐదు ప్రశ్నలు రాయండి. 10 మా**

సమాజంలోనికి కళలు, సాహిత్యం, మానవతావాదం కూడా ప్రవేశించింది. చిత్రకళలో సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం ప్రభావం చాలా పడింది. మానవ శరీరాన్ని, ఆకృతులను చిత్రించారు. లియోనార్డో డావిన్సీ, మైకెల్ ఆంజిలో, రాఫెల్ బట్టనెల్లీ, టీటీయాన్ మొదలైనవారు ఆనాటి విఖ్యాత చిత్రకారులు. డావిన్సీ "మోనాలిసా" ఈ నాటికీ ఒక అద్భుతమైన కళాఖండం. చాలా మంది చిత్రకారులకు "మోనాలిసా" చిత్రం ఒక ప్రేరణ.

**ఆ). ఈ కింది గేయాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మార్కులు**

శ్రీరామ భూపాలుడూ పట్టాభిషిక్తుడై కొలువుండగా
భారత శత్రుఘ్నులపుడూ సౌమిత్రి వరుస సేవలు సేయగా
మారుతాత్మజలప్పుడూ రాఘవుల జేరి పాదము లొత్తగా
సుగ్రీవుడా కొలువులో కూర్మితో నమ్ము డై కొలువుండగా.

1. ఎవరికి పట్టాభిషేకం జరుగుతున్నది?
2. ఎవరెవరు సేవలు చేస్తున్నారు?
3. హనుమంతుడు ఏం చేస్తున్నాడు?
4. సుగ్రీవుడు హాజరైనాడని తెలిపే పంక్తిని రాయండి?
5. పై పంక్తులు ఏ పాఠంలోనిది?

**ఇ). కింది పేరాను చదవండి. దీనిని సొంత మాటల్లో రాయండి.** 5 మార్కులు

అతిప్రాచీన కాలం నుండి పేరు ప్రతిష్ఠలు వహించిన కాశ్మీర భూమిని చూడబోతున్నామనే ఆతురత మా నరనరాల్లో నిండి ఉంది. బస్ ముందుకు సాగుతుండగా చల్లని ప్రభాతపవనం ఒంటిని

తాకుతూ కన్నతల్లి స్పర్శలా హాయినీ ఉపశమనాన్ని కలిగిస్తోంది. కనిపించీ కనిపించనట్లున్న ఆ పర్వత శిఖరాలు మనస్సును ఏదో అవ్యక్త భావంతో నింపుతున్నవి.

**II. స్వీయరచన - వ్యవహార రూపాలు** **50 మార్కులు**

**అ). కింది పద్యాన్ని రాసి భావం రాయండి.** 10 మార్కులు

"ధనం కూడబెట్టి ...........................................................................

.................................................................................................

.................................................................................................

...............................................................................................వినురవేమ.

**ఆ). శ్రీకృష్ణుని లీలల గురించి "8" వాక్యాలు రాయండి** 8 మార్కులు

**ఇ). నీకు తెల్సిన హాస్య సంఘటను "6" వాక్యాలలో రాయండి.** 6 మార్కులు

**ఈ). రజనీ బడి నుండి ఆలస్యంగా ఇంటికి వచ్చింది. వాళ్ల అమ్మ కంగారు పడింది. రజనికి వాళ్ల అమ్మకు మధ్య జరిగిన సంభాషణ రాయండి.** 8 మార్కులు

అమ్మ : ...........................................................................

రజని : ...........................................................................

అమ్మ : ...........................................................................

రజని : ...........................................................................

అమ్మ : ...........................................................................

రజని : ...........................................................................

అమ్మ : ...........................................................................

రజని : ...........................................................................

**ఉ). కాలుష్యం గురించి 3 పేరాలలో వ్యాసం రాయండి.** 8 మార్కులు

**ఊ). గత మూడు రోజులలో నీవు చేసిన ముఖ్యమైన పనులను తేదీ వారీగా దినచర్యగా రాయండి.** 8 మార్కులు

**III. పదజాలాభివృద్ధి - వాక్యరచన** **15 మార్కులు**

**అ). కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.** 4 మార్కులు

1) చిన్నతనంలోనె రంగారావు దృష్టి మందగించింది.

2) రామప్ప దేవాలయం శిల్పకళకు ఒక గొప్ప తార్కాణం.

3) సుబ్బిశెట్టికి దురాశ మెండు

4) రామయ్య మాటను ఎవరు ఖాతరు చెయ్యరు.

**ఆ). కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.** 4 మార్కులు

1) ప్రశాంతంగా 2). సొంతముగా 3). అభ్యుదయం 4) ఆతురత

**ఇ). కింది వాక్యాల్లో నిత్య బహువచన పదాలను గుర్తించండి.** 3 మార్కులు

1) ఎండాకాలం నీళ్లు కరువు. 2) కర్నూలులో కందులు బాగా పండిస్తారు.

3) పాప పాలు తాగి నిద్రపోయింది.

**ఈ) కింది పదాలకు వ్యతిరేకపదాలు రాసి పదం, ఆ రెండింటిని ఉపయోగించి వాక్యం రాయండి.** 4 మార్కులు

1) కింద 2) లాభం

**IV. భాషాంశాలు** **15 మార్కులు**

**అ) కింది పదాన్ని విడదీసి సంధి పేరు రాయండి.** 3 మార్కులు

1) పాలు ద్రావి 2) వాడుడక్కరి 3) వానింజూపెద

**ఆ) కింది సమాసాలకు అర్థం రాసి వాటి పేరు రాయండి.** 3 మార్కులు

1) కూరగాయలు 2)పరపతి 3) చక్రధరుడు

**ఇ) ఈ కింది ఖాళీలలో సరైన విభక్తులు రాయండి.** 2 మార్కులు

1) గోపాల్ నిన్న బడి ... రాలేదు. అతనికి జ్వరం రావడం ... డాక్టరు వద్ద ... వెళ్లాడు. డాక్టర్ గోపాల్ ... టెస్ట్ చేసి మందులు ఇచ్చాడు.

**ఈ) కింది క్రియ పదానికి భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకు చెందిన వాక్యాలు రాయండి.** 3 మార్కులు

వచ్చుట

**ఉ). కింది వాక్యాలు ఏరకమైన వాక్యాలో పేరు రాయండి.** 3 మార్కులు

1. గోపి, అక్కడికి వెంటనే వెళ్లు
2. నేను హైదరాబాదుకు వెళ్లాలి.
3. రాధ నదిని దాటగలదు.

**ఊ). కింది వాక్యంలోని అసమాపక క్రియకు వ్యతిరేక పదం రాసి దానిని ఉపయోగించి సొంత వాక్యం రాయండి.** 1 మార్కు

రాజు ఇష్టంగా సినిమాకు వెళ్లాడు.

***